తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
01 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :



## సమన్వయంతో అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు చేపట్టాలి

❑ బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
జిల్లాలో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పనులు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ పై సంబంధిత అధికారులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసిలి నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ రామగుండం పరిధిలో పలు చోట్ల డ్యామేజైన బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ మరో మారు వేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆర్‌డబీ, మిషన్ భగీరథ, ఎన్.పి.డి.సి.ఎల్, లోకల్ బాడీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు.నూతన విద్యుత్ పోల్స్, త్రాగు నీటి పైప్ లైన్ , రోడ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఆ ప్రాంతంలో వేసిన అండర్ గ్రౌండ్ డ్యామేజ్ కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సెల్ ఫోన్ నెట్ వర్క్ సజావుగా కొనసాగేందుకు వేసవి కాలంలో విద్యుత్ కోతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని, మెయింటెనెన్స్ పనుల నిమిత్తం కరెంట్ కోతులు విధించే అవసరం వస్తే బ్యాకప్ ముగిసే లోపు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరిగేలా చూడాలని అన్నారు. సెల్ ఫోన్ సిగ్నల్, బి.ఎస్.ఎన్.ఎల్ అండర్ గ్రౌండ్ కేబుల్ సంబంధించి ప్రతి నెలా సంబంధిత శాఖ అధికారులు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ కాళిందిని,ఆర్ అండ్ బి ఈ ఈ బావ్ సింగ్ , సి సెక్షన్ సూపరిండెంట్ కుమారస్వామి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాల సేవ అనంతరం ఘన వీడ్కోలు :కలెక్టర్ కోయ శ్రీ హర్ష

❑ జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవి విరమణ

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
దీర్ఘకాలం ప్రజలకు సేవలు అందించిన ఉద్యోగుల పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగాయని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం రంగంపల్లి లోని సాయి గార్డెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచయ్య పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ముఖ్య అతిథిగా హాజరై పంచాయతీ అధికారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న జిల్లా పంచాయతీ అధికారి కు తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికలు సజావుగా జరగడంలో పంచాయతీ అధికారి కీలక పాత్ర



పోషించారని,కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నిర్వహిస్తూ బాధ్యతలను నెరవేర్చే వారని కలెక్టర్ గుర్తు చేశారు.పదవి విరమణ తర్వాత కూడా అవసరమైన సమయంలో ప్రభుత్వానికి తమ సూచనలు సలహాలు అందజేస్తూ సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన జిల్లా పంచాయతీ అధికారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రూ 49 కోట్లతో బోధన్ మున్సిపల్ బడ్జెట్ ఆమోదం

### హాజరైన అడిషనల్ కలెక్టర్ దిలీప్

**బోధన్, మార్చి 31 ( జనంసాక్షి ) :**
బోధన్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం 49 కోట్లతో గౌరవ కౌన్సిలర్ సభ్యులు ఆమోదం తెలిపారు. బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంకు నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ దిలీప్ హాజరయ్యారు. అధికారుల సమక్షంలో మున్సిపల్ చైర్మన్ తూము పద్మ, వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ, కౌన్సిలర్లు 49 కోట్లతో బడ్జెట్ ను ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, మేనేజర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పాటు

### అడిషనల్ డీసీపీ వెంకటరమణ

**వీణవంక మార్చి 31(జనం సాక్షి)**
వీణవంక నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు తోడ్పడతాయని ఒక్క సీసీ కెమెరా వెయ్యి మంది పోలీసులతో సమానమని కరీంనగర్ అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ వెంకటరమణ అన్నారు.వీణవంక మండలం లోని చల్లూరు గ్రామంలో గ్రామస్థుల సహకారంతో సుమారు1.90 లక్షలతో 13 సీసీ కెమెరాలు స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ అడిషనల్ డీసీపీ వెంకటరమణ హుజూరాబాద్ ఏసీపీ మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీ నారాయణ, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం సీసీ కెమెరాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతీ, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని,ఇప్పటికే పలు గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.గ్రామాలలో నేరం జరిగినపుడు దాన్ని వీలైనంత త్వరగా పరిష్కరించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయనిపెద్ద పెద్ద



నేరాలను కూడా సీసీ కెమెరాల ద్వారా గుర్తించవచ్చని తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామస్తుల దాతలంరినీ ఈ సందర్భంగా అభినందించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.అనంతరం పోలీసు అధికారులను ,దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ ఫసియొద్దీన్,పాలకవర్గ సభ్యులు,నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్కపెల్లి లక్ష్మణ్,పొదిల రమేష్, తిరుపతి,శ్రీనివాస్,పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్ పి రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిది మార్చి 31 (జనంసాక్షి)**
హనుమాన్ జయంతి ర్యాలీ మార్గాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు,ర్యాలీ రూట్ మ్యాప్ పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. శాంతియుత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఏప్రిల్ 02న హనుమాన్ జయంతి సందర్భంగా కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న శోభాయాత్ర మార్గం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మంగళవారం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు.ర్యాలీ సజావుగా, శాంతియుత వాతావరణంలో జరిగేందుకు తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులతో చర్చించి పలు కీలక సూచనలు చేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి ర్యాలీ సాగే రూట్ మ్యాప్‌ను పరిశీలించిన వారు, మార్గంలోని ప్రధాన కూడళ్ల ను సందర్శించి ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు.అనంతరం ర్యాలీ నిర్వహణ ప్రతినిధులతో కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వేడుకలను క్రమశిక్షణతో నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్, ఎస్పీ లు మాట్లాడుతూ, పట్టణంలోని ముఖ్య మార్గాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డ్రోన్ కెమెరాలు , సీసీటీవీల ద్వారా నిరంతరం నిఘా కొనసాగుతుందని తెలిపారు.ఇతరులకు ఇబ్బంది కలగకుండా భక్తులు, నిర్వాహకులు పోలీస్ శాఖకు సహకరించి ఈ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి, ఎస్.హెచ్.ఓ నరహరి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్,ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ-2లో పారదర్శకంగా క్వార్టర్స్ కౌన్సిలింగ్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 31 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ రామగు ండం-2 ఏరియా లోని ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా యాజమాన్యం నిర్వహించే క్వార్టర్స్ కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహించింది. మంగళవారం సిఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కౌన్సిలింగ్‌కు ముఖ్య అతిధిగా అధికార ప్రతినిధి పీ. అరవిందరావు హాజరై ప్రారంభించి మాట్లాడారు. సీనియార్టీ ప్రకారం క్వార్టర్లు పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్వార్టర్స్ కౌన్సిలింగ్‌లో 464 క్వార్టర్స్‌కుగాను 192 మంది దరఖాస్తు చేసుకొని 77 మంది ఉద్యోగులు హాజరైనట్లు తెలిపారు. ఇందులో 41 మంది క్వార్టర్స్ తీసుకోగా వారికి అలాట్ మెంటు ఆర్డర్ కాపీలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కౌన్సిలింగ్‌లో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డివైపియం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, సంక్షేమాధికారి నరేష్, సివిల్ ఈఈ లిఖిత్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ కలవేని రాజమౌళి, పర్సనల్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, శ్రీలేఖ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ నరెందర్ రెడ్డి, సేవాసమితి కో-ఆర్డినేటర్ గొర్రె అనూష, క్వార్టర్ సెక్షన్ గార్డు ఓరం సురేష్, మహబూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక దశలోనే

### పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్

### బచ్‌పన్ కిడ్స్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**యైటీంక్లయిన్ కాలనీ :** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక దశలోనే. ఏర్పడుతుందని పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ అన్నారు. పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాల యుకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మంగళవారం సీఈఆర్ క్లబ్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ లావణ్య శ్రీధర్ హాజరై జ్యోతి ప్ర.జ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఈ ప్రాథమిక దశలోనే ఏర్పడుతుందని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో కొనసాగాయి. ఆనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకల్లో పాఠశాల హెచ్ఎం సుధారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమాబేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతశ్రీ, హారిక, అనూష, మాధవి, సంధ్య, పిఈటి అశోక్ పోషకులు పాల్గొన్నారు.

## తెర్లుమద్ది గ్రామంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ

**ముస్తాబాద్ మార్చి 31 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలో సర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ ఆధ్వర్యంలో ఉద్యానవన శాఖ ద్వారా 86 మంది రైతులకు ఉచితంగా కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. వేసవి కాలంలో కూరగాయల కొరతను దృష్టిలో ఉంచుకొని రైతు సోదరులకు టమాటా, బెండకాయ, మిర్చి, తోటకూర, పాలకూర విత్తనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి గోవర్ధన్, మండల వ్యవసాయ శాఖ అధికారి అనూష, నరేష్, గ్రామ కార్యదర్శి సౌజన్యతో పాటు వార్డు సభ్యులు బద్ధ రాములు, చిర్రం మహేష్, నీతేట్ల రూప, కొమ్మెట రాజు, అంతడుపుల మంజుల దేవయ్య, కొమ్మెట రాజలింగయ్య, కొండం విష్ణు, జంపెల్లి తిరుపతి, గోక దివ్య,స్వామి, మామిండ్ల కనకవ్వ,శ్రీనివాస్ పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కూరగాయల రైతులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేసవి కాలంలో రైతులకు ఉపయోగపడేలా విత్తనాలు పంపిణీ చేసినందుకు సర్పంచ్ బైతి దుర్గమ్మను రైతులు అభినందించారు.



## ఏటీఎం నగదు డ్రా చేస్తున్నారా... ఏప్రిల్ 1 నుంచి ఈ మార్పులు తెలుసుకోండి



**ముస్తాబాద్ మార్చి 31( జనం సాక్షి)**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా 2026,27 ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ 1 నుంచి దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ నిబంధనల్లో పలు కీలక మార్పులు అమల్లోకి రాబోతున్నాయి. నగదు వినియోగాన్ని తగ్గించి, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే లక్ష్యంతో హెచ్‌డీఎఫ్‌సీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటి ప్రధాన బ్యాంకులు ఏటీఎంవిత్‌డ్రా పరిమితులు, సేవా రుసుములను సవరించాయి. ఉచిత పరిధిలోకి యూపీఐ విత్‌డ్రాలుఇప్పటివరకు ఏటీఎంలలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ ద్వారా నగదు తీసుకునే సదుపాయంపై ప్రత్యేక ఛార్జీలు ఉండేవి కావు. అయితే ఏప్రిల్ 1 నుంచి ఈ విధానంలో మార్పు రానుంది. యూపీఐ ఆధారిత నగదు ఉపసంహరణలను కూడా నెలవారీ ఉచిత ఏటీఎం లావాదేవీల కోటాలోనే చేర్చనున్నట్లు హెచ్‌డీఎఫ్‌సీ వంటి బ్యాంకులు ప్రకటించాయి. ఖాతాదారులు తమకు నిర్దేశించిన ఉచిత పరిమితిని దాటితే, యూపీఐ ద్వారా చేసే ప్రతి విత్‌డ్రాపై రూ. 23తో పాటు అదనపు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. సాధారణంగా మెట్రో నగరాల్లో ఇతర బ్యాంక్ ఏటీఎంలలో 3, నాన్-మెట్రో నగరాల్లో 5 ఉచిత లావాదేవీలకు అవకాశం ఉన్న విషయం తెలిసిందే.పీఎన్‌బీ విత్‌డ్రా లిమిట్‌లో భారీ కోతపంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ డెబిట్ కార్డులపై రోజువారీ నగదు విత్‌డ్రా పరిమితిని భారీగా తగ్గించింది. ప్లాటినం, గోల్డ్, బిజినెస్ కార్డుల పరిమితిని రూ. 1,00,000 నుంచి రూ. 50,000కు తగ్గించారు. అదేవిధంగా, సెలెక్ట్, సిగ్నేచర్ కార్డుల పరిమితిని రూ. 1,50,000 నుంచి రూ. 75,000కు కుదించారు. అంటే, దాదాపు 50 శాతం మేర పరిమితుల్లో కోత విధించారు. మరోవైపు బంధన్ బ్యాంక్ కూడా పరిమితి మించిన లావాదేవీలపై రూ. 10 చొప్పున వసూలు చేయనున్నట్లు తెలిపింది. భద్రత పెంపు, డిజిటల్ ప్రోత్సాహం.ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు ఓటీపీతో పాటు పిన్ లేదా బయోమెట్రిక్ వంటి రెండంచెల భద్రతను తప్పనిసరి చేశారు. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించడం, బ్యాంకుల నిర్వహణ వ్యయాలను నియంత్రించడమే ఈ మార్పుల ముఖ్య ఉద్దేశమని బ్యాంకింగ్ వర్గాలు వివరిస్తున్నాయి. వినియోగదారులు మారిన నిబంధనలను గమనించి, అనవసర ఛార్జీల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నాయి.

## బిఆర్ఎస్ నుండి తెలంగాణ జాగృతిలోకి... కూర సురేష్ పటేల్



**గంభీరావుపేట మార్చి 31(జనం సాక్షి);**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీ గా పనిచేస్తున్న ప్రస్తుత బిఆర్ఎస్ నాయకుడు కూర సురేష్ పటేల్, మంగళవారం రోజు హైదరాబాదులోని జాగృతి కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవిత ఆధ్వర్యంలో కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు వీరితోపాటు, ఎర్ర నరసయ్య, రంగారావు, ఉన్నారు,కూర సురేష్ పటేల్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం అభివృద్ధి ముఖ్యమని, తెలంగాణ జాగృతి వల్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ విడిచిన కీలక నేత.. మున్నూరు కాపు సామాజిక వర్గం నేత. 2001తెలంగాణ పోరాటం నుండి తెలంగాణ ఉద్యమకారుడు బీసీ మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్దుబిడ్డ, బి ఆర్ ఎస్ పార్టీని వీడడం.. చర్చనీయంగా మారిపోయింది.. ప్రస్తుతం రాష్ట్ర మున్నూరుకాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేస్తున్న ముఖ్య నాయకుడు మండలంలో అత్యధిక జనాభా గలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం నేత రాష్ట్రంలో ప్రముఖులు మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులతో పాటు మంచి పట్టున నాయకుడు ఇప్పుడు జన జాగృతి పార్టీలోకి చేరడం బి ఆర్ ఎస్ కు పెద్ద ఎదురు దెబ్బ అని చెప్పుకోవచ్చు, సామాజిక వర్గం న్యాయం జరుగుతలేదని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం నుండి ఇప్పటివరకు 2001 నుండి 2026 వరకు పార్టీలో కీలకంగా పని చేసినప్పటికీ బీసీ సామాజిక వర్గానికి అందులో మున్నూరు కాపు సామాజిక వర్గానికి గుర్తింపు రాలేదని, దానికి తోడు ఒక పార్టీ కార్యకర్త ఎన్ని సంవత్సరాలు పని చేసినప్పటికీ ఒక ఎమ్మెల్యే ను నేరుగా కలవకపోవడం సమస్య చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్న ఎంతోమంది ఉన్నారని, సరియైన గుర్తింపు లేక పార్టీ వీడినట్టు సమాచారం.

## అర్ధరాత్రి అకాల వర్షం..అన్నదాతలకు తీవ్ర నష్టం



**నిజామాబాద్ బ్యూరో, మార్చి 31: (జనంసాక్షి)**రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు అన్నదాతలను ఆగం చేస్తున్నాయి. మంగళవారం అర్ధరాత్రి పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో ఆరబెట్టిన పంటలు తడిసిపోయాయి.రాష్ట్రంలో వారం రోజులుగా ఎండలు మండుతున్న విషయం తెలిసిందే. సోమవారం నుంచి భానుడు కాస్త శాంతించాడు. అయితే వరుణుడు తన ప్రతాపం చూపాడు. సోమవారం పలు ప్రాంతాల్లో చిరు జల్లులు కురిశాయి. అర్ధరాత్రి కొన్ని జిల్లాల్లో భారీ వర్షం పడిం?ఆ జిల్లాల్లోతెలంగాణలోని నిర్మల్?, ఆదిలాబాద్?, నిజామాబాద్, కామారెడ్డి, సిరిసిల్లాలో వాన దంచికొట్టింది. ఆ జిల్లాలకు అధికారులు రెడ్ అలెర్ట్? జారీ చేశారు. జగిత్యాల, మంచిర్యాల, ఆసిఫాబాద్?, కరీంనగర్?, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మెదక్?, సిద్దిపేట జిల్లాల్లో సైతం వర్షం పడింది. మంగళవారం సైతం పలు ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ అధికారులు తెలిపారు. అక్కడక్కడ వడగళ్ల వాన పడే ఛాన్స్ ఉంది.రైతులకు నష్టంఅకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరబెట్టిన ధాన్యం, పసుపు తడిసిపోయింది. కోతకు వచ్చిన సమయంలో వర్షాలతో వడ్లు నేలరాలయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి వాతావరణం మేఘావృతం అయి ఉంది. చలిగాలులు వీస్తున్నాయి. అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురుస్తున్నాయి.

## ప్రజా పాలనపై సర్పంచులకు అవగాహన

**ముస్తాబాద్ మార్చ్ 31( జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లచ్చులు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా పాలనలో భాగంగా ఏప్రిల్ 2 న ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించి. గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి తెలియజేయాలి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవాలి .గ్రామంలో సర్పంచ్ గ్రామంలో కుల సంఘాలు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వహీద్, మండల వ్యవ అధికారి అనిల్, హౌసింగ్ ఏఈ సంతోష్, వివిధ గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# సజావుగా మంథని సహకార సంఘం సర్వసభ్య సమావేశం



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని కార్యాలయంలో మంగళవారం జరిగిన 88వ సర్వ సభ్య సమావేశం సజావుగా జరిగింది. సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె. అనిల్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, టీజీఈఆర్సీ సలహాదారు శశిభూషణ్ కాచే, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, సంఘ మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మాజీ ఎంపిపి కొండ శంకర్, మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, సంఘ మాజీ చైర్మన్ ఎక్కేటి అనంత రెడ్డి, కెడిసిసి బ్యాంకు మేనేజర్ కె.ఉదయశ్రీ, మున్సిపల్ కౌన్సిలర్లు, సంఘ మాజీ డైరెక్టర్లు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగిశించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ జమ ఖర్చుల పట్టికను చదివి వినిపించారు. అలాగే సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమివ్వడం తో పాటు సభ్యుల సూచనలను తీసుకున్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, మద్దికట్ల స్రవంతి, జంబోజు శ్రీమతి, వేముల లక్ష్మీ, ఎల్లంకి వంశీధర్, సర్పంచు ఆర్ల నాగరాజు, పోచయ్య, గుడిసె గట్టయ్య, గట్టయ్య, సంఘ మాజీ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, మాచిడి రాజుగౌడ్, పెద్దిరాజు ప్రభాకర్, రావికటి సతీష్ కుమార్, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు మూల పురుషోత్తం రెడ్డి, రామడుగు మారుతి, గోటికార్ కిషన్,గుండా పాపారావు, పర్వవేన మోహన్,ఎరుకల ప్రవీణ్, అయిలి శ్రీనివాస్, ఊట్ల అనిల్, డిగంబర్. , మంథని లక్ష్మణ్, పలువురు ప్రజా ప్రతి నిధులు, నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి ర్యాలీలో డీజే వాడకం నిషిద్ధం

## జిల్లా సీపీ పి సాయి చైతన్య



**బోధన్, మార్చి 31 ( జనంసాక్షి ) :** హనుమాన్ జయంతి ర్యాలీలో డీజే వాడకం లేదని శాంతియుతంగా జయం తిని జరుపుకోవాలని జిల్లా సీపీ పి సాయి చైతన్య స్పష్టం చేశారు.. బోధన్‌లో హనుమాన్ జయంతి ర్యాలీ సందర్భంగా ఆర్గనైజర్లతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ర్యాలీలో పాటించవలసిన నియమ నిబంధనలు క్షుణ్ణంగా చర్చించడం జరిగింది. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా భక్తిశ్రద్ధలతో ఉత్సాహం జరుపుకోవాలని ర్యాలీ పూర్తిగా ఆధ్యాత్మికముగా నిర్వహించుకోవాలని అదే సమయంలో ఇతరులకు మరియు సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే చట్ట వ్యతిరేకంగా ప్రవర్తిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హనుమాన్ జయంతి శోభాయాత్రను గత సంవత్సర క్రితం జరిగిన మాదిరిగానే అనుమతి గలదు అదే రూట్ లో నిర్వహించాలి కొత్త రూట్ లకు అనుమతి ఎలాంటిది లేదు పాత రూటు ప్రకారమే అనుమతి గలదు. నిర్వాహకులు తప్పనిసరి వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి వారికి ముందుగానే ర్యాలీకి సంబంధించినటువంటి సూచనలు తెలియజేయాలి అన్నారు. డిజె సౌండ్ సిస్టం పూర్తిగా నిషేధమని తెలియజేశారు. డ్రోన్లు వాడకం నిషేధమని తెలిపారు. ఈ సమావేశంలో ర్యాలీ ఆర్గనైజర్లు వారి సందేహాలు సలహాలు గౌరవ పోలీస్ కమిషనర్ గారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి పి. శ్రీనివాస్, బోధన్ ఎస్. హెచ్. ఓ వెంకట్ నారాయణ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు, ఎస్సైలు మరియు హిందూ ధర్మ ప్రచార మండలి ప్రవీణ్ గుప్తా, ఆర్గనైజేషన్ గోపి , విశ్వ హిందూ పరిషత్ హరికృష్ణ రెడ్డి, మారుతీ మందిరం పూజారి ప్రవీణ్ మహారాజ్, విద్యావికాస్ నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేపై మాట్లాడితే సహించేది లేదు

## నగర మేయర్ మహంకాళి స్వామి

**గోదావరిఖని, జనంసాక్షి :** వేల కోట్లతో రామగుండం అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యేపైన కౌశిక హరి బురద జల్లే మాట్లాడుతున్నాడని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాగూర్ పై ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్వామి హెచ్చరించారు. ఇకపై హెచ్చరికలు ఉండవనీ, జరిగే పరిణామాలకు మీరే బాధ్యులు అంటూ మహంకాళి స్వామి పేర్కొన్నారు.ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధినీ చూసి ఓర్వలేకనే నిందలు వేస్తున్నారని మహంకాళి స్వామి అన్నారు.80 కోట్లతో రామగుండంలో ఐటిఐ ని ఏటిసిగా మార్చి అందరికీ కూడా ట్రైనింగ్ ఇప్పిస్తున్నారనీ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పై లేనిపోని ఆరోపణలు కౌశిక్ హరి చేస్తున్నారని స్వామి అన్నారు. రామగుండంలో జరిగే అభివృద్ధి రోడ్లు డ్రైనేజీలు ప్రతి చోట జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేకనే కౌశిక హరి మాట్లాడ ుతున్నారని స్వామి ఆరోపించారు.బూడిద దొంగ, ఇసుక దొంగ, జన్కో భూముల కబ్జా చేసిన కౌశిక హరి నీతి మాటలు మాట్లాడటం ఏంటి అని మేయర్ ఏదేవా చేశారు.గత పది సంవత్సరాల లో ఎన్నడు



కూడా ప్రజల కోసం ఎందుకు ఆలోచించలేదనీ, బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, సోమరాపు సత్యనారాయణను మహంకాళి స్వామి నిలదీశారు.కోరు కంటి చందర్ ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కౌశిక హరి కి ధర్నాలు గుర్తుకు రాలేదన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధి దిశలో రాష్ట్రంలో ముందుగులో ఉండే విధంగా ముందుకు వెళ్తుంటే ఓర్వలేక నానా రకాల అపోహలు సృష్టించి అబద్ధపు ప్రచారం చేస్తూ నిందలు వేస్తున్నారని స్వామి పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో భాగంగా పెగడాపల్లిలో

## ఉచిత మెగా వైద్య శిబిరం



**బోధన్, మార్చి 31 ( జనంసాక్షి ) :** బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో మంగళవారం ప్రజాపాలనలో భాగంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు శిబిరాన్ని సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వచ్చి గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు, వైద్యంకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి మరి నిధులు తీసుకొని రావడం జరుగుతుందన్నారు. అయితే ప్రజాపాలనలో భాగంగా పెగడాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్యం అందించేందుకు శిబిరాన్ని నిర్వహించడం హర్షదాయకమన్నారు. ఈ శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు జవేరియా సుల్తానా, ఉప సర్పంచ్ షబ్బీర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు కారడి సాయిబాబా, గ్రామస్తులు మంద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం



కథలాపూర్, మార్చి 31(జనం సాక్షి ) కథలాపూర్ మండల కేంద్రంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ మహా అభియాన్ – 2026 సందర్భంగా 24 గంటల శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల, సిద్ధాంతపరమైన పార్టీ అని తెలిపారు. ఇతర పార్టీలతో పోలిస్తే బిజెపి ప్రత్యేకత దాని బలమైన సిద్ధాంతాలు, దేశభక్తి భావన, మరియు సేవా దృక్పథం అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను గుండెల్లో పెట్టుకుని పనిచేయాలని సూచించారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతం---సమాజంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరాలి అన్న భావన---ప్రతి కార్యకర్తకు మార్గదర్శకమని అన్నారు.అదే భావంతో పార్టీ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి,వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపుని చ్చారు. క్రమశిక్షణే పార్టీ బలమని,ఒక కార్యకర్త తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ మరియు దేశ ప్రయోజనాలను ముందుంచాలని తెలిపారు.పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో, అంకితభావంతో నిర్వర్తిస్తేనే బిజెపి మరింత బలపడుతుందని అన్నారు.ఇలాంటి శిక్షణ శిబిరాలు కార్యకర్తలకు పార్టీ చరిత్ర, సిద్ధాం తాలు,విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించి నాయకత్వ లక్షణాలను పెంపొం దిస్తాయని చెప్పారు. ప్రతి కార్యకర్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని కోరారు.మండల స్థాయి నుండి బూత్ స్థాయి వరకు క్రమబద్ధమైన వ్యవస్థను నిర్మించి పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పని చేస్తే భవిష్యత్తులో బిజెపి ఘన విజయాలు సాధించడం ఖాయం అని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి మాజీ మండల అధ్యక్షులు ముంజ శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ హాజరై కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.పాల్గొన్న ప్రతి కార్యకర్త ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, సీనియర్ నాయకులు బద్రి సత్యం, గాందారి శ్రీనివాస్, పిడుగు ఆనంద్ రెడ్డి,కంటే రాజాం, అందే రాజాం మరియు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇంచార్జ్,సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు

# పేరు మార్చడమే కాదు.. పేదలకు ఉపాధి దూరం చేశారు

## ఉపాధి హామీ పథకంపై మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం పేరు మార్చడమే కాదు.. పేదలకు ఉపాధి దూరం చేస్తున్నదని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును 'వీబీ-జీఆర్జే'గా మార్చి, మహాత్మా గాంధీ పేరును తొలగించడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. గ్రామీణ నియో జకవర్గం నుంచి ఎన్నికైన బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గ్రామీణ ప్రజల ఆందోళనలను విస్మరించకూడదని సూచించారు. సోనియా గాంధీ ఆధ్వర్యంలో రూపొంది, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చే అమలు చేయబడిన ఈ చారిత్రాత్మక పథకం కోట్లాది గ్రామీణ కుటుంబాలకు ఆసరా ఇచ్చిందన్నారు. నిధుల తగ్గింపు, పనిదినాల తగ్గుదల గ్రామీణ జీవనోపాధిని ప్రభావితం చేస్తున్నాయి. ఆదిలాబాద్, నిర్మల్‌లో పనులు తగ్గితే, ఆ బాధ్యతను సంబంధిత బీజేపీ ప్రతినిధులే వహించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ని ప్రారంభించిన పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద



**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను మంగళవారం స్థానిక ఐటిఐ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా విద్యాధికారి శారద పాల్గొని విద్యార్థులు స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు 800 మీటర్స్ పరుగు పందెం పోటీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా యువజన మరియు క్రీడా అధికారి సురేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొత్తం 28 మంది బాల బాలికలు రావడం జరిగింది. దీనిలో ఎంపిక కాబడిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్,పెద్దపెల్లి జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుల శోభారాణి, కొమురోజు శ్రీనివాస్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి పెదపల్లి ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి

### - సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ కి ఘన సన్మానం



**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని పెంచుతూ, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందిస్తున్న పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ ని, వారి బృందాన్ని రాగినేడు గ్రామ సర్పంచ్ సోమకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.పేదలకు అండగా వైద్య బృందం గ్రామాల్లోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలాది రూపాయలు ఖర్చయ్యే హెర్నియా, గాల్ బ్లాడర్ స్టోన్స్ (పిత్తాశయ రాళ్లు) వంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహిస్తూ ఈ ఆసుపత్రి జిల్లాలోనే నెంబర్ వన్ ఆసుపత్రిగా గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ, డాక్టర్ శ్రీధర్ మరియు సాయి ప్రసాద్ (సర్జన్)లు పేద ప్రజల పాలిట దేవుళ్లుగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాగినేడు సర్పంచ్ సోమకుమార్, బ్రాహ్మణపల్లి ఉపసర్పంచ్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు: పరమేష్, గుమ్మడి విజయ్, సోమచంద్రయ్య ,గ్రామస్తులు చింతపండు మల్లయ్య మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.వైద్య సేవలలో అంకితభావంతో పనిచేస్తున్న డాక్టర్ శ్రీధర్ మరియు వారి బృందాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో సేవలందించాలని ఆకాంక్షించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి తిరుగుబోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌడ సంఘం

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
కమాన్పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం అధ్యక్షులు బైరి అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో గత వారంలో రేణుక ఎల్లమ్మ పట్నాలు నిర్వహించారు. మంగళవారం గౌడ సంఘం కుటుంబ సభ్యులు మహిళలు అందరూ పాల్గొని అమ్మవారికి తిరుగువారం బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు.





## అట్టహాసంగా గాయత్రి డిగ్రీ - పీ.జీ కళాశాల ఫేర్ వెల్ డే సంబరాలు

**- కష్టపడి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి**

**- కన్నవారి కలలను నెరవేర్చాలి - పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**

పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లోగాయత్రి డిగ్రీ అండ్ పి జి కళాశాల వీడ్కోలు మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ ఈ కార్యకమానికి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సోషల్ మీడియాకు ప్రభావితం కావద్దని. విద్యార్థులు తమలోని నైపుణ్యాలను గుర్తించి రాణించాలని, పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, కష్టపడితే ఏదైనా సాధించగలమని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, కన్నవారి కలలను నెరవేర్చి జీవితంలో ఉన్నత స్థాయి హోదాతో జీవించాలని, ప్రేమ పేరుతో మోసపోవద్దని, మంచి ఆలోచనతో విద్య నాభ్యసించాలని సూచించారు. గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యతోనే కాకుండా జీవన నైపుణ్యాలు పెంపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని అన్నారు. కేవలం ప్రభుత్వ ఉద్యోగాల పైనే దృష్టి పెట్టకుండా, ప్రైవేట్ రంగంలో కూడా అపారమైన అవకాశాలు ఉన్నాయి అన్నారు. ఈ పోటీని తట్టుకోవాలంటే విద్యార్థులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని, దాన్ని సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తే విజయం తప్పక వరిస్తుంది అన్నారు. డిగ్రీ విద్య పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు దిశా నిర్దేశం చేస్తూ వారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు చేరుకొని, మన విద్యాసంస్థకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిభిరంలో పాల్గొన్న వాలంటీర్సకు పెద్దపల్లి ఏ సి పి గజ్జి కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఉత్తేజపరిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 8 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :
ఏప్రిల్ 8 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు.వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు.నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు ఏప్రిల్ 8 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ హెచ్ టి టి పి ఎస్//టీజీ ఓ బి ఎం ఎం ఎస్ సీజ్ గౌ ఇన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు..



## గాలి దుమారం బీభత్సం-ఇంటి పైకప్పు రేకులు ధ్వంసం

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామంలో అకస్మాత్తుగా వీచిన భారీ గాలి దుమారం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ గాలి తీవ్రత కారణంగా పెంచికల్ పేట్ గ్రామానికి చెందిన తిప్పారపు రాజు గారి ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గాలి వేగం ఎక్కువగా ఉండటంతో రేకులు ఎగిరిపడి ఇంటి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ఘటనలో ఇంటి సభ్యులు సురక్షితంగా బయటపడినప్పటికీ, ఆస్తి నష్టం సంభవించింది.ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ గారు ప్రభుత్వం నుండి ఏదైనా ఆర్థిక సహాయం వచ్చేలా చూడాలని అధికారులకు తెలిపారు. గాలి దుమారం కారణంగా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇలాంటి సహజ విపత్తుల సమయంలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## కేజీబీవీల్లో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్

### - జీసీడీఓ కవిత

**పెద్దపల్లి,మార్చి 31(జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీబీఎస్) చదువుతున్న విద్యార్థినులను జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేసే దిశగా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించినట్లు జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ (జి సి డి ఓ) కవిత ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు.గ్రామీణ ప్రాంత బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ప్రత్యేక కోచింగ్ ప్రారంభిస్తున్నామని, కేజీబీవీ జూలపల్లి లో, వైద్య రంగంలో రాణించాలనుకునే విద్యార్థినుల కోసం (నీట్) కోచింగ్ ,కేజీబీవీ రామగుండం లో ఇంజనీరింగ్ రంగం పై ఆసక్తి ఉన్న వారి కోసం (జేఈఈ) కోచింగ్ , కేజీబీవీ సుల్తానాబాద్ లో ,న్యాయ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థినుల కోసం (క్లాట్) కోచింగ్ ,నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో, పక్కా ప్రణాళికతో కూడిన బోధన అందిస్తున్నామని , విద్యార్థినులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడంతో పాటు, వారిలోని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు క్రమం తప్పకుండా మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు వివరించారు.గ్రామీణ ప్రాంతాల బాలికలకు పట్టణ విద్యార్థులతో సమానంగా అవకాశాలు కల్పించి, మెడికల్, ఇంజనీరింగ్, లా వంటి ప్రతిష్టాత్మక రంగాలలో వారు ప్రవేశాలు పొందేలా చేయడమే ఈ శిక్షణ ప్రధాన ఉద్దేశమని, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని జీసీడీఓ కవిత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ ఆధ్వర్యం లో గాలికుంట వ్యాధి నివారణ టీకాలు

**సుల్తానాబాద్,మార్చి 31(జనంసాక్షి) :**
మండలం లో ఐతరాజుపల్లి గ్రామం లో గాలికుంట నివారణ టీకాల కార్యక్రమం సర్పంచ్ దీకొండ భూమేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం లోని పశువులకు ఆరోగ్య పరిరక్షణ ఎంత ముఖ్యమో రైతులకు తెలిపారు. గాలికుంట వ్యాధి నివారణకు ప్రతి పశువుకు టీకాలు తప్పనిసరిగా వేయించు కోవాలని సూచించారు.జూన్ మాసం లో పశు వైద్యాధికారి ద్వారా ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు.క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో పశు వైద్యాధికారి రఘుపతిరెడ్డి, వార్డు సభ్యుడు ఎర్రం రమణ రెడ్డి, గోపాలమిత్ర సూపర్ వైజర్ జూని, గోపాలమిత్రులు తిరుపతి, శ్రీకాంత్, ఫక్రుద్దీన్, సమ్మయ్య, తిరుపతి యాదవ్, సత్యం పాల్గొన్నారు. వీరు గ్రామం లో దాదాపు 250 పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేశారు.గ్రామం లోని రైతులు కూడా ఈ కార్యక్రమం లో చురుకుగా పాల్గొని తమ పశువులకు టీకాలు సద్వినియోగం చేసుకున్నారు.



# 4 లక్షల వ్యయంతో డిజిటల్ క్లాస్‌రూమ్ ప్రారంభం



**కరీంనగర్ టౌన్ , మార్చి 31 (జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలోని ఎంపీ యుపిఎస్ ఇస్లాంనగర్ పాఠశాలలో 4 లక్షల వ్యయంతో డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండ వేణుమూర్తి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కంప్యూటర్లతో కూడిన డిజిటల్ క్లాస్‌రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఇన్వర్టర్, బ్యాటరీ వ్యవస్థ, సౌండ్ సిస్టమ్‌ను అందించారు. అదనంగా ఆఫీస్ టేబుల్స్, అల్మిరాలు, ప్రింటర్, వాటర్ ప్యూరిఫైయర్, వాటర్ ఫ్రిజ్ మరియు విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోల అన్నారెడ్డి, బొమ్మ పావన్, చిదుర సురేష్, ముక్క శరత్ కృష్ణ (అధ్యక్షుడు), మయడం శివకాంత్ (కార్యదర్శి), బట్టు వినోద్ (ఖజాంచి), అలాగే తిమ్మాపూర్ ఎంఈఓ వి. శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు వసీమ, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య అవసరాన్ని వివరించి, లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు.

## ఎన్టీపీసీ.. తెలంగాణలో ఎస్ఆర్ఎస్ఎం క్రీడా పోటీలు ప్రారంభం..



**గోదావరిఖని, జనంసాక్షి:** ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణలో దక్షిణ ప్రాంత క్రీడోత్సవాలు (ఎస్ఆర్ఎస్ఎం 2025?26) 30న ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈడి (ఆర్డ టి)చందన్ కుమార్ సమంత హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ వేడుకలో ఉన్నతాధికారులు, గౌరవ అతిథులు, యూనియన్ మరియు అసోసియేషన్ ప్రతినిధులు, డీఎంఎస్ సభ్యులు, వివిధ యూనిట్ల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడోత్సవాల్లో ఎస్ ఆర్ హెచ్ క్యూ, సింహాద్రి, ఎన్‌టీఈసీఎల్ వల్లూర్, కుడ్గి, రామగుండం మరియు తెలంగాణ యూనిట్ల నుంచి జట్లు పాల్గొంటూ ఐక్యత, జట్టు భావన, ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తున్నాయి. ఈ ఏడాది వాలీబాల్ (పురుషులు), బాస్కెట్‌బాల్ (మహిళలు), ఈత (పురుషులు ఒ మహిళలు) ప్రధాన క్రీడలుగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమం ముఖ్య అతిథి మరియు ఆహ్వానితులకు స్వాగతం పలకడంతో ప్రారంభమైంది. అనంతరం ఎన్టీపీసీ గీతం, పుష్పగుచ్ఛాల అందజేత, ట్రోఫీలు మరియు కప్పుల ఆవిష్కరణ జరిగింది. వివిధ యూనిట్ల జట్లు తమ పరిచయాన్ని ఇవ్వడంతో రంగురంగుల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, సహకార భావానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. అనంతరం క్రీడోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఆపై పటాకుల ప్రదర్శన, బెలూన్ల విడుదల, క్రీడా ప్రమాణ స్వీకారం, టార్చ్ ర్యాలీ వంటి ఆకర్షణీయ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం చివరలో తెలంగాణ జీఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.

## సకాలంలో గర్భిణీ మహిళకు రక్తదానం చేసిన రామచందర్ రావు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన స్రవంతి గర్భిణీ రక్తహీనతతో బాధపడుతుండడం తో సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తదాత బూరుగుపల్లి రామచందర్ రావు మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి సకాలంలో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారు రక్తం అవసరమని సంప్రదిస్తున్నారని వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని అన్నారు, ప్రస్తుతం వేసవికాలం కావడం వలన రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని, ప్రతి సంవత్సరం రెండుసార్లు రక్తదానం చేసే రక్తదాతలకు గుండె జబ్బు,క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో నివేదికలు తెలియజేయడం జరిగిందని అన్నారు. రక్తదానానికి సహకరించిన సామర్థ్యం నందు,రక్తదాత రామారావుకు పేషంట్ బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఎన్టిపిసిలో బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
వచ్చే నెలలో రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్ ) కార్యక్రమం ప్రారంభం కానున్న నేపథ్యంలో బూత్ లెవెల్ అధికారులకు సోమవారం కాకతీయ కళ్యాణ మండపంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , జిల్లా ఎలక్టోరల్ అధికారి జె. అరుణ శ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో రామగుండం , అంతర్గానీ , పాలకుర్తి మండలాల తహశీల్దార్ లు లక్ష్మీ , రవీందర్ పటేల్ , సునీత , సి డి పి ఓ అలేఖ్య పటేల్ నాయబ్ తహశీల్దార్ అనిల్ , బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే నివారణ సాధ్యమే

### క్షయ వ్యాధి సూపర్ వైజర్ రేఖ

**పిట్లం మార్చి 31(జనం సాక్షి)**
పిట్లం మండల పరిధిలోని ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ధర్మారం గ్రామంలో క్షయవ్యాధి శిబిరాన్ని నిర్వహించినట్లు క్షయ వ్యాధి సూపర్వైజర్ రేఖ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... క్షయ వ్యాధి నివారణకు మందులు ఉన్నాయన్నారు. టిబి ఉందని ఎవరు కూడా ఆందోళనకు గురి కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి మొత్తం 80 మంది సభ్యులను స్క్రీనింగ్ చేయగా అందులో 43 మందికి ఎక్సరే పూర్తయినట్లు తెలిపారు. మిగతా 16 మంది సభ్యులకు కఫం పరీక్షకు పంపినట్లు తెలియజేశారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపించగానే నిర్లక్ష్యం చేయకుండా పూర్తిస్థాయిలో చికిత్స చేయించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేకల మారుతి ఎం ల్ హెచ్ పీ స్వప్న, ఎక్సరే టెక్నీషియన్ కళ్యాణ్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.





## పదవి విరమణ పొందిన వీరబుచ్చయ్యకు ఆత్మీయ సన్మానం

**రామగిరి, ( జనంసాక్షి ) :**
పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య మంగళవారం పదవీ విరమణ పొందగా.. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి సమావేశానికి రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మహేశ్వర్‌రావు, చందనాపూర్ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, ముస్త్యాల సర్పంచ్ సుంకరి మహేష్ తదితరులు హాజరై వీర బుచ్చయ్య దంపతులకు పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలు కప్పి ఆత్మీయ సన్మానం చేశారు.

## విజయ్ కుమార్ సిక్దార్ సేవలు ప్రశంసనీయం.. ఆర్ఇడి చందన్ కుమార్ సమంత..



**గోదావరిఖని, జనంసాక్షి:**
ఎన్‌టీపీసీ రామగుండంలో ఏజీఎం (హెచ్ఆర్) బిజోయ్ కుమార్ సిక్దార్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సూపర్‌అన్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. 2007లో ఎన్‌టీపీసీలో చేరిన సిక్దార్, సంస్థకు ఎన్నో సంవత్సరాల పాటు విశిష్టమైన, నిబద్ధతతో కూడిన సేవలు అందించి, తన ప్రొఫెషనలిజం, నాయకత్వం, ప్రతిభతో అందరి గౌరవాన్ని సంపాదించారు. మనుష్య కేంద్రిత దృక్పథంతో ప్రసిద్ధి చెందిన ఆయన, హెచ్ఆర్ విధానాలను బలోపేతం చేయడంలో, సానుకూల పని వాతావరణాన్ని ఏర్పరచడంలో, ఉద్యోగుల మధ్య మంచి సంబంధాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన మార్గదర్శనం, వినయం, సహకారం సహోద్యోగులపై చిరస్థాయిగా ముద్రవేసాయి. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆర్ అండ్ టీ) చందన్ కుమార్ సమంత సిక్దార్‌ను సత్కరించి, సంస్థకు అందించిన అమూల్య సేవలను ప్రశంసించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి కూడా కార్యక్రమానికి హాజరై సిక్దార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు, ఉద్యోగులు, సహోద్యోగులు పాల్గొని, సిక్దార్ ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, సార్థకమైన భవిష్యత్తు కోసం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచితం వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ముత్తారం మార్చి 31(జనంసాక్షి )**
ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జ్ఞాపకార్థంగా శ్రీ పాద ట్రస్ట్ పేరుతో తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టీటీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు మంథని నియోజకవర్గంలో ప్రజల అనిత సేవలందించడం జరుగుతుందని అన్నారు. ముత్తారం మండల ప్రజల ఆరోగ్య సమస్యలపై దృష్టి సారించి ఏప్రిల్,3,4,తేదీలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ముత్తారం మండలంలోని 15 గ్రామపంచాయతీ సంబందించిన ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధిగా ఎన్నికై ముత్తారం మండలానికి వచ్చిన సెగ్గం రాజేష్ శాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,కేషన్ పల్లి ఉపసర్పంచ్ సింగనవేన సదానందం నాయకులు నూనెటి కృష్ణ,కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుండంపల్లి గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం

**మల్లాపూర్, మార్చి31 (జనంసాక్షి)**

మండలం లోని గుండంపల్లి గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఏ డి ఇ జక్కుల అమరేందర్ మంగళవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ దప్పుల పద్మ నర్సయ్య,మార్కెట్ చైర్మన్ అంత డుపుల పుష్పలత నర్సయ్య,రాఘవపేట సెక్షన్ ఏ ఇ సిరిపురం సంతోష్ కుమార్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ రవీందర్,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్,లైన్ మెన్ లక్ష్మణ్, వినీత్,సిబ్బంది, ఉప సర్పంచ్ గంగాధర్, మామిడి లక్ష్మారెడ్డి, జక్కుల కొమురయ్య, గంగారెడ్డి,గంగాధర్, విజయ్, నరేష్, అంజయ్య, రాజేందర్,మిద్దె అంజయ్య, అనిల్,ఆల్మోస్ట్ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ డి ఇ అమరేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యుత్ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్‌లను స్వయంగా మార్చేందుకు ప్రయత్నించ కూడదని, ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.



అలాగే వ్యవసాయ మోటర్ల కు కెపాసిటర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులకు సూచించారు.అలాగే గుండంపల్లి గ్రామంలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ఒక ముఖ్య సమస్యకు పరిష్కారం లభించింది. పోచమ్మ దేవాలయం నుండి వైకుంఠ ధామం వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, వీధి దీపాలు వెలిగే విధంగా లైన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమస్య పరిష్కారంపై సర్పంచ్ మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యుత్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఎస్పీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా గసికంటి అరుణ్

**రుద్రంగి మార్చి 31 (జనంసాక్షి)**



బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా సోమవారం రుద్రంగికి చెందిన గసికంటి అరుణ్ నియమితులయ్యారు. పార్టీ బలోపేతానికి, బహుజనుల హక్కుల కోసం ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పార్టీ అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అరుణ్ కీలక పాత్ర పోషిస్తారని పార్టీ నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రహీం శేఖర్, జిల్లా అధ్యక్షుడు కొమ్మాట అశోక్ మరియు బీఎస్పీ నాయకులకు ఈ సందర్భంగా అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్, కాన్షీరామ్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని, జిల్లాలో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకం పట్ల పలువురు పార్టీ కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలంలోని దుబ్బపల్లె గ్రామానికి చెందిన చెందిన ఆరిపెల్లి ప్రసాద్ కు 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. ప్రసాద్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 3.00 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.





# కమాన్ పూర్ తైబజార్ వేలం పాట రూ. 2,01,000

**మంథని, ( జనంసాక్షి ) :**

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం వారసంత వేలం పాట రూ.2,01,000 రూపాయలకు నవునూరి అనిల్ గౌడ్ దక్కించుకున్నారు. మంగళవారం కమాన్ పూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఇన్చార్జి ఎంపీడీవో, ఎంపీఓ సౌమ్య, గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, కార్యదర్శి రాము ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అనిల్ గౌడ్ తో పాటు గుర్రం లక్ష్మీమల్లు, గుంజపడుగు రవి తదితరులు పాల్గొన్నారు. అత్యధిక మొత్తం వేలం పాట పాడి కమాన్ పూర్ తై బజార్ ను అనిల్ గౌడ్ దక్కించుకున్నారు. గత సంవత్సరం ఈ వారసంత తై బజార్ వేలం పాట రూ. 1,54,500 కు పోగా.. ఈ సంవత్సరం రూ.2,01,000 కు పోవడం విశేషం. ఏప్రిల్ 1, 2026 నుంచి మార్చి 31, 2027 ఆర్థిక సంవత్సరం పాటు వారసంత తై బజార్ లో జీపీ నిబంధనల మేరకు పన్ను వసూలు చేసుకోవడానికి వీలుంటుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు మిట్ట సందీప్, మెరుగు కుమార్, గుంజపడుగు నవీన్, పచ్చునూరి రాజ్ కుమార్, తూటి రాజు, జిపి సిబ్బంది తో పాటు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 వ తేదీన ఆమ్దాపూర్ లో కుస్తీ పోటీలు

**బోధన్, మార్చి 31 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం ఆమ్దాపూర్ గ్రామంలో ఏప్రిల్ 2 వ తేదీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కుస్తీ పోటీలను పురస్కరించుకొని మల్ల యోధులు అధిక సంఖ్యలో వచ్చి కుస్తీ పోటీలలో పాల్గొనాలని వారు కోరారు. సాయంత్రం 3.30 ని.లకు గ్రామంలోని వాటర్ ప్లాంట్ వద్ద కుస్తీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అలాగే గ్రామస్తులు సైతం అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామ అభివృద్ధి కమిటీ కోరారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మేడపాటి ప్రకాష్ రెడ్డి రెండవసారి వరించిన పదవి

**బోధన్, మార్చి 31 ( జనంసాక్షి ) :**



బోధన్ నియోజకవర్గ సీనియర్ బిజెపి నాయకులు, ఏంపీఆర్ ఫౌండేషన్ చైర్మన్ సేవా స్ఫూర్తితో ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించిన మేడపాటి ప్రకాష్ రెడ్డికి రెండవసారి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎంపిక అయినారు. సమాజ సేవలో మీ నిరంతర కృషి, పార్టీ పట్ల మీ అంకితభావం, నాయకత్వ లక్షణాలు గుర్తింపుగా ఈ గౌరవ స్థానం మళ్లీ పొందడం మా అందరికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని పార్టీ నాయకులు, కార్యకర్తలు కొనియాడుతున్నారు. క్లిష్ట సమయాల్లో మీరు ప్రజలకు అందించిన సేవలు, కార్యకర్తల పట్ల చూపిన ఆదరణ, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల పరిష్కారానికి చేసిన కృషి ప్రతీ ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మీరు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయ వంతమై, బోధన్ నియోజకవర్గ అభివృద్ధికి, బీజేపీ పార్టీ బలోపేతానికి మరింత దోహదం చేయాలని బీజేపీ అభిమానులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. మీ నాయకత్వంలో మరింత మంది యువత ప్రేరణ పొందాలని ఆశిస్తూ మీరు మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## పూడికతీత పనులను పరిశీలించిన నగర మేయర్..

**గోదావరిఖని, జనంసాక్షి ;**



మునుసిపల్ కార్యాలయం నుండి ఫైవ్ ఇంక్ లైన్ వరకు ఉన్న ప్రధాన రహదారిలో రోడ్ల ప్రక్కన ఇసుక, మట్టి పేరుకుపోయి ప్రమాదకరంగా మారడంతో మంగళ వారం తెల్లవారుఝామునే వాటిని తొలగింపజేసే పనిలో పడ్డారు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మునిసిపల్ కార్యాలయం ముందు రోడ్డులో ఇరువైపులా బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో పూడుకుపోయిన మట్టిని తొలగింపజేసారు, స్థానిక 9వ డివిజన్ వినోభానగర్ లో కాలువలలో పూడిక తొలగించే పనులను పర్యవేక్షించారు. సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన వెంట పలువురు కార్పొరేటర్లతో పాటు నగర పాలక సంస్థ అధికారులు ఉన్నారు.

## అర్థమెటిక్.. రీజనింగ్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి

**○ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా..**

**గోదావరిఖని, జనంసాక్షి :**

స్థానిక శారదనగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీఎస్ కేసి ఆధ్వర్యంలో రెండు రోజుల అర్థమెటిక్, రీజనింగ్ అనే అంశం మీద నాంది ఫౌండేషన్ తరపున మహీంద్రా ప్రైడ్ క్లాస్ రూమ్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కళాశాల టీఎస్ కేసి ఆధ్వర్యంలో రెండవ, మూడవ సంవత్సరం అన్ని గ్రూపుల విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ జై కిషన్ ఓజా కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పోటీ పరీక్షలకు ఎంతో ఉపయోగమని, ఇటువంటి అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని, ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన టి ఎస్ కే సి కోఆర్డినేటర్ డాక్టర్ జి. సుబ్బారావు, టి ఎస్ కే సి మెంటార్ పి ఉషారాణిని అభినందించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా




హాజరైన సాగర్ అర్థమెటిక్, రీజనింగ్ గురించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చక్కగా బోధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, ఐక్యుఏసి కోఆర్డినేటర్ సవిత, ఎన్సిసి ఆఫీసర్ తిరుపతి, డాక్టర్ సతీష్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ లో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించిన సిద్ధార్థ విద్యార్థులు

## సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి




**కరీంనగర్, మార్చి 31 (జనంసాక్షి) :**
స్థానిక మంకమ్మతోటలోని సిద్ధార్థ విద్యాసంస్థల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ లో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... మా సిద్దార్థ పాఠశాలలలో 6వ తరగతి చదువుతున్న ఎస్. ధనుష్ 3వ స్థానంలో, 8వ తరగతి చదువుతున్న వి. ఆప్తి 4వ స్థానంలో, 9వ తరగతి చదువుతున్న జి.సాత్విక 5వ స్థానంలో ఉత్తీర్ణత సాధించి బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, మారుతున్న సమాజంలో ప్రతి విద్యార్థి ఇలాంటి పోటీపరీక్షలను తట్టుకుంటూ గొప్ప విజయాలను సాధించాలని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.



# ముఖ్యమంత్రి ఆర్థిక సాయం

**ముస్తాబాద్ (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలం మద్దికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ధనకుల కొండయ్య ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ ముఖ్యమంత్రి ఆర్థిక సాయం దరఖాస్తు పెట్టుకున్న వెంటనే నేరుగా ఇంటికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారణాల కళ అనిల్, కదిరేతిరుపతి, బత్తుల దేవేందర్, నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికాలో ప్రజలకు వైద్య సేవలు

**ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన**

**280 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు,ఉచిత మందులు పంపిణి**

**మండల వైద్యాధికారి డాక్టర్.అమరేందర్ రావు వెల్లడి**



**ముత్తారం మార్చి 31(జనంసాక్షి)**
పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆసుపత్రిలో మంగళవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల పనుల్లో భాగంగా జిల్లాలోని మెడికల్ కళాశాల ప్రత్యేక వైద్యులతో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సుధాటి రవీందర్ రావు ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలనుండి వైద్య శిబిరానికి వచ్చే ప్రజలు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల పనులు కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యధికారులతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.రామగుండం మెడికల్ కళాశాల నుండి స్పెషల్ డాక్టర్లు క్యాంప్ కు విచ్చేసి ప్రజలకు వివిధ రోగాలకు సంబంధించిన వ్యాధులకు వైద్య చికిత్సలు చేశారు అని అన్నారు.ఉచిత వైద్య సేవలు అందించడం కోసం ఐదుగురు డాక్టర్ లు వచ్చారని, ఇందులో గైనకాలజిస్ట్,కంటి,పంటి డాక్టర్లతో పాటు ఆర్థోపెడిక్,పిల్లల వైద్యు లు,ఇంకా ఆయా రోగాలకు సంబందించిన వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేయడం జరిగింది అని తెలిపారు.. అలాగే ఆసుపత్రిలో మధ్యాహ్నం వరకు వైద్య శిబిరాని ప్రజలు సుమారు 300 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.మండల కేంద్రంలో ఎప్పుడు వైద్య శిబిరం ఏర్పాటు చేసిన రామగుండం మెడికల్ కళాశాల నుండి ప్రత్యేక వైద్యధికారులను తీసుకురావడం జరిగింది అన్నారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు రక్త పరీక్షలు,డయాబేటిక్, బిపి ఇతరతర పరీక్షలు చేయడం జరిగింది అన్నారు.ఈ శిబిరంలో చిల్డ్రన్స్, గైనకాలజస్ట్,ఆర్థో పెడిక్,డెంటిస్ట్,ఐ స్పెషలిస్ట్,జనరల్ ఫిజీషియాన్ విభాగాలకు సంబందించిన డాక్టర్లు ఉచితంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారన్నారు.ఈ శిబిరమునకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఉచిత వైద్య చికిత్సలు చేయించుకున్నారని,వారికీ మందులు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఏర్పాటు చేసిన స్పెషల్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది అని డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో గైనకాలజస్ట్ డాక్టర్ స్వప్న,ఆర్థో పెడిక్ డాక్టర్ సాయి కుమార్,డెంటిస్ట్ డాక్టర్ నైనా హర్షలి,ఐ స్పెషలిస్ట్ డాక్టర్ రఘు వేణు,జనరల్ ఫిజీషియాన్ డాక్టర్ నోవెల్, చైల్డ్ స్పెషలిస్ట్ డాక్టర్ శివాణి తోపాటు వైద్య సిబ్బంది సి హెచ్ ఓ లలిత, పి హెచ్ ఎన్ గ్రేసీమని,సూపవైజర్ రమాదేవి,హెచ్ ఏ శ్రీనివాస్ ,ఎంఎల్ హెచ్ పి దీప్తి,లావణ్య,స్టాఫ్ నర్సులు రవళి,జాన్సీ,ఏఎన్ఎం లు దుర్గ,కళావతి,సునీత,రమాదేవి,ప్రవంతి,శృతి తదితరులు పాల్గొన్నారు.



# గ్యార లక్ష్మి కుటుంబాన్ని పరామార్శించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31 (జనంసాక్షి)**
కామారెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్, మాచారెడ్డి మాజీ జడ్పిటిసి సభ్యురాలు గ్యార లక్ష్మి మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గ్యార లక్ష్మి స్వగ్రామం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం పోతారం గ్రామంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపీ సంతాపం తెలిపారు.గ్యార లక్ష్మి జడ్పిటిసి సభ్యురాలుగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని కొనియాడారు. ఆయన వెంట డీసీసీ ఉపాధ్యక్షులు నిమ్మ విజయ్ కుమార్ రెడ్డి, పంపరి లక్ష్మణ్, కౌన్సిలర్ తాటి ప్రసాద్,మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్,జమిల్, జూలూరి సుధాకర్,చాట్ల వంశీ,సాయిబాబా,నాయకులు రాజశేఖర్, అరుణ్, తదితరులు ఉన్నారు.

# గన్నేరువరం గ్రామంలో ఘనంగా ఎల్లమ్మ సిద్దోగం ప్రారంభం

**గన్నేరువరం, మార్చి 31 (జనంసాక్షి):**
గన్నేరువరం మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గన్నేరువరం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం నిర్వహించడం గాను 800 సంవత్సరాల చరిత్ర కలదని అలాగే గౌడ సంఘం సభ్యులు మంగళవారం అమ్మవారిని ఊరేగింపుగా పుట్టకు ధనిపోయుట నిర్వహించారు, అనంతరం గ్రామంలో ఇంటింటి నుండి అమ్మవారికి బోనాలు నిర్వహించి లందే నుండి ఎల్లమ్మ ఎదుర్కొని గడ ఊరేగింపుగా డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని కొనసాగించారు. అనంతరం మంగళవారం, బుధవారం రోజున గావు పట్టుట సిద్దులు తిరుగుట అమ్మవారి కళ్యాణం ఉంటుంది, కాబట్టి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో బుధవారం నాడు హాజరై అమ్మవారిని దర్శించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











**ఉడుదాల ఎల్లమ్మ గుడి నిర్మాణం పూర్తి..**
ఎల్లమ్మ తల్లి సిద్ధోగం సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం సమీపంలో ఉడుదాల ఎల్లమ్మ గుడి నిర్మాణానికి గన్నేరువరం కి చెందిన బుర్ర సాధన - శ్రీకాంత్ లు దాతలు గుడి నిర్మాణానికి ముందుకొచ్చి నిర్మాణం పూర్తి చేశారు. వారు మాట్లాడుతూ నాగపుట్ట 30 సంవత్సరాల క్రితం వెలిసిందని భక్తులు నాగుల పంచమి రోజు ఇబ్బంది పడుతున్నారని అందుకే గుడి నిర్మాణం చేశామని తెలిపారు. వారు కోరిన కోరికలు తీర్చినయని అన్నారు. ఇప్పుడు ప్రశాంతంగా పూజలు జరుపుకోవచ్చని అన్నారు. ఎల్లమ్మ సిద్ధోగం రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు..



**విద్యుత్ దీపాల వెలుగులో దేవాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర తిరుపతి గౌడ్**

ఎల్లమ్మ జాతరను వైభవంగా నిర్వహించేందుకు గౌడ సంఘం సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.. ఆలయంతో పాటు ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాల వెలుగులతో అందంగా అలంకరించారు. ఎల్లమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.

**ఎల్లమ్మ దేవాలయం వద్ద పోలీసుల బందోబస్తు..**



ఎస్సై నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎల్లమ్మ సిద్ధోగం సందర్భంగా ఎల్లమ్మ దేవాలయం వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశాం..

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లడమే బీఆర్ఎస్ నైజం

**❑ హరీష్ రావు నోట ప్రతి రోజు అబద్దాలే ❑ అసెంబ్లీలో హరీష్ రావు, కేటీఆర్ లకే ఎక్కువ సమయం**

**❑ ప్రతి ఎన్నికల్లో ఓటమితో నైనా జ్ఞానోదయంకానీ బీఆర్ఎస్ నాయకత్వం**

సుల్తానాబాద్,మార్చి 31(జనంసాక్షి) : తాజాగా జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అత్యధిక సమయం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకే ఇచ్చినప్పటికీ తమ గొంతు నొక్కారని ఆ పార్టీ నేత హరీష్ రావు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిశాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ధ్వజమెత్తారు.తెలంగాణ అసెంబ్లీ సి ఎల్ పి మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో తెలంగాణప్రభుత్వవిప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లడమే హరీష్ రావు పనిగా పెట్టుకున్నారని అన్నారు. ప్రజలు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తున్నా బీఆర్ఎస్ కు మాత్రం జ్ఞానోదయం జరగడంలేదని విమర్శించారు. అసెంబ్లీలో తాము గొంతు నొక్కితే అసెంబ్లీ రికార్డుల ప్రకారం 4 గంటల16 నిమిషాలు ఎలా మాట్లాడారని విజయ రమణారావు హరీష్ రావును ప్రశ్నించారు. హరీష్ రావు నిజాయితీ ఏమిటో ఈ లెక్కలే చెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం అబద్దాలాడడంలోనూ దిగజారి పోయారని ఆయన వాక్యాన్నించారు. అబద్ధాలు ఆడితేనే బతికేస్తాయికి హరీష్ రావు చేరారని అన్నారు. అసెంబ్లీలో కేటీఆర్ 1 గంట 44 నిమిషాలు మాట్లాడారని వివరించారు. కేటీఆర్, హరీష్ రావులు ఇద్దరు కలిసి దాదాపు 6:00 గంటలు అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ శాసనసభ్యులు, మంత్రులు, సీఎం కంటే మూడు గంటలు వీరే ఎక్కువగా మాట్లాడినట్టు అసెంబ్లీ రికార్డులే తెలుపుతున్నాయని విజయ రమణారావు వెల్లడించారు. అయినప్పటికీ తమ గొంతు నొక్కారని బీఆర్ఎస్ నేతలు పేర్కొనడం వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీని గాంధీభవన్ గా మార్చారని అనడం నీతి బాహ్యమని విజయ రమణారావు మండిపడ్డారు. ప్రతిపక్షాలకే మూడు గంటలు ఎక్కువగా మాట్లాడే అవకాశం కల్పించడం రాష్ట్ర ప్రయోజనాల కోసమా.. లేక గాంధీభవన్ గా మార్చినట్టా.. ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. రోజు రాత్రి 10 నుండి అర్ధరాత్రి వరకు కూడా అసెంబ్లీ నడిచిన రోజులు ఉన్నాయని అన్నారు. ఇలా ప్రజా సమస్యల కోసం అసెంబ్లీని నడిపితే దిశా దశ లేని రీతిలో నడిపారని అనడం కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే అని పేర్కొన్నారు. అన్ని పద్దుల మీద సమగ్ర చర్చ జరిగిందని, అన్ని పద్దులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడడం చివరలో వాకౌట్ చేసి వెళ్లిపోవడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందని చెప్పారు.గత 10 ఏళ్లలో అసెంబ్లీలో కెసిఆర్, కెటిఆర్ చేసిన ప్రసంగాలు కూడా ఎథిక్స్ కమిటీకి పంపాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, పంచాయితీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఘోర ఓటమి చెందినప్పటికీ ఆ పార్టీకి జ్ఞానోదయం జరగడం లేదన్నారు. సిట్టింగ్ జడ్జి లేదా హౌస్ కమిటీతో మైనింగ్ అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేయడంలో అర్థం లేదన్నారు. ముఖ్యమంత్రి సిబి సిఐడితో విచారణ జరిపిస్తామని ప్రకటించినప్పటికీ ఎందుకు అంగీకరించడం లేదని విజయ రమణారావు ప్రశ్నించారు. కవిత జైలులో ఉన్నప్పుడు బిజెపి నేతల కాళ్లు పట్టుకోవడానికి ఢిల్లీకి చెక్కర్లు కొట్టిన కేటీఆర్, హరీష్ రావులు ఈరోజు రాష్ట్రాన్ని 10 ఏళ్లపాటు దోచుకున్న ఆస్తుల



పంపకంలో తేడాలు రావడంతో కొట్లాడుకుంటున్నారని చెప్పారు. వీరి ధ్యాసంతా అక్రమార్జ న కోసమే కానీ ప్రజల కోసం కాదని, ప్రజా ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారం అంతా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల కోసమే అసెంబ్లీని కుదించారని విమర్శించడం సబబు కాదన్నారు, గతంలో టిఆర్ఎస్ కంటే ఎక్కువగానే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాని దేనిని ఆయన స్పష్టం చేశారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అవకాశాలు ఇవ్వకుండా అనగదొక్కారని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నేత బట్టి విక్రమార్క కు ఆ హోదా దక్కకుండా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి దళితుడిని ప్రతిపక్ష నాయకుడుగా ఉండకుండా చేశారని, మంగళవారం, అసెంబ్లీ స్పీకర్ దళితుడు అయినందుకే అసెంబ్లీ సమావేశాలను రాద్ధాంతం చేస్తున్నారని ప్రభుత్వ విప్ విమర్శించారు. రానున్న రోజుల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 10,000కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 31 (జనం సాక్షి) మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్రం లో 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 10,000 పది వేల కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు. ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు,స్వావలంబనకు భరోసా,బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహాలక్ష్మి పథకం అమలు ద్వారా నిన్నటి వరకు మహిళలు 290 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేసి, దాదాపు పది వేల కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని, మహిళా ప్రయాణికులను సన్మానించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వేచ్ఛగా ప్రయాణాలు చేస్తూ తమ అవసరాలను సులభంగా నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని,మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు.జిల్లా స్థాయిలో రూ.6.56 కోట్ల వరకు ఆదా జరిగిందని అన్నారు.ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని , ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని,బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని, మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు.ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప వరంతో పాటు గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరా లకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, జిల్లా గ్రామీణ అభివృద్ధి





అధికారి సురేందర్, డిపో మేనేజర్, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, అడిషనల్ డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఎస్ హెచ్ జి మహిళలు, ప్రయాణికులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నల్ల నియామకం



సుల్తానాబాద్,మార్చి 31(జనంసాక్షి) : నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు నల్ల మనోహర్ రెడ్డికి రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మంగళవారం ప్రకటించింది. దీంతో నల్ల అభిమానుల్లో హర్షాతి రేఖలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా నల్లమనోహర్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గంలో పాటు పెద్దపల్లి జిల్లా లో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. సేవ కార్యక్రమాలకు పెట్టింది పేరుగా నల్ల మనోహర్ రెడ్డికి గుర్తింపు ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బీ ర్ యస్ పార్టీ నుండి టిక్కెట్టు ఆశించి భంగపడ్డ నల్ల మనోహర్ రెడ్డి చివరికి బిజెపిలో చేరి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. తన రాజకీయ అనుభవాన్ని గుర్తించి బిజెపి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గంలో చోటు లభించడంతో మరింత బాధ్యత పెరిగిందని బిజెపి పార్టీని బలోపేతం చేయడంలో ముందుంటానని రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి పెద్దపల్లి నియోజకవర్గం లో బిజెపి బలమైన శక్తిగా ఎదుగుతుందని నల్ల మనోహర్ రెడ్డి తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కాగా నల్ల నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## అకాల వర్షానికి నేలకొరిగిన పంట

**మండలంలో అకాల వర్షం**



**చొప్పదండి, మార్చి 31 (జనం సాక్షి):** చొప్పదండి మండలంలో సోమవారం రాత్రి అకాల వర్షం కురిసింది. సోమవారం అర్ధరాత్రి ఈదురుగాల్పులతో కూడిన వర్షానికి మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలోని పలు గ్రామాలలో మామిడి తోటలలోమామిడికాయలు నేలరాలాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట నేలరాలిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరై ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## కేరళ ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ( జనంసాక్షి ) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంగళవారం కేరళ రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కేరళ రాష్ట్రంలోని ఎర్నాకులం జిల్లా కొడంగలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో యుడిఎఫ్ అభ్యర్థి ఓజి జనేష్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ బిజీ బిజీగా గడిపారు. కేరళ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీ, యుడిఎఫ్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కేరళ ఓటర్లను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.



# నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం లో 312.42 కోట్ల రూ. బడ్జెట్ కు, 11 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం

**నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ప్రారంభం..**

**ముఖ్యఅతిథిగా సర్వసభ్య సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా..**

**హాజరైన కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు..**





**కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (జనంసాక్షి) :** కరీంనగర్ నగరపాలక సంస్థ బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ అధ్యక్షతన, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు సమక్షంలో జరిగిన బడ్జెట్, సర్వసభ్య సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర గీతం తో ప్రారంభమైన పాలకవర్గ సమావేశాలు దేశ జాతీయ గీతాలాపనతో ముగిసింది. నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరం అంచనాలు, సవరించిన బడ్జెట్ పద్దుల ఆమోద నిమిత్తం 312.42 కోట్ల రూ. బడ్జెట్ కు, 11 ఎజెండా అంశాలకు పాలకవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బడ్జెట్ లో నగరపాలక సంస్థ ఆదాయం నుండి పొరుగు సేవలు, ఉద్యోగ జీతాలు, పారిశుధ్య నిర్వహణ, రుణ వాయిదాల చెల్లింపులు, 10 శాతం నిధులను సోంత ఆదాయ వనరులు, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్స్ కేంద్ర ఆర్థిక సంఘం నిధుల నుండి వనమహోత్సవం కు కేటాయించారు. నగరపాలక సంస్థ నిధుల నుండి 1/3 నిధులను విలీన గ్రామాల డివిజన్ ప్రాంతాలు, అభివృద్ధి చెందని ప్రాంతాలు, బలహీన వర్గాల ప్రాంతాలు, మైనారిటీ, మురికి వాడ ప్రాంతాల మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్ లో కేటాయించడం జరిగింది. అంతేకాక మిగిలిన నగరపాలక సంస్థ నిధులను వివిధ వార్డుల అభివృద్ధి పనులకు కేటాయించారు. బడ్జెట్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ గ్రాంట్ల వచ్చే ఆదాయం తో పాటు నగరపాలక సంస్థ ఆధాయం నుండి వచ్చే ఆధాయ వ్యయాల పై చర్చించి బడ్జెట్ అంచనాలు, సవరించిన బడ్జెట్ ఆమోదం తెలిపారు. సర్వసభ్య సమావేశం జీరో అవర్ లో పాలకవర్గ సభ్యులు డివిజన్ల వారిగా ప్రజలు ఎదుర్కుంటున్న పారిశుధ్యం, మంచి నీటి సరఫరా, లీకేజీలు, ఆస్తి పన్నుల వసూళ్లు వాటి హెచ్చు తగ్గులు, రోడ్లు, డ్రైనేజీలు, సిగ్నల్స్, ప్లాస్టిక్, వీధి కుక్కలు, కోతుల స్వైర విహారం, ఎంక్రోజ్ మెంట్, భవన నిర్మాణ అనుతులు, పార్కుల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, స్మశాన వాటికల నిర్వహణ, వనమహోత్సవ నిర్వహణ లాంటి తదితర ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. డివిజన్ల వారిగా పాలకవర్గ సభ్యుల సమస్యల పై మేయర్, కమిషనర్ లు వివరణ ఇచ్చారు. అధికారుల పనితీరు పై పాలకవర్గ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ... పలువురి పనితీరు పై సభలో ప్రసంగించారు. పాలకవర్గ సభ్యులు లేవనెత్తిన ప్రతి సమస్య పై మేయర్ కొలగాని శ్రీనివాస్ వివరణ ఇస్తూ... దశల వారిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... కరీంనగర్ నగరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. నగరపాలక సంస్థ అభివృద్ధి కొసం 312 కోట్ల బడ్జెట్ ను ప్రవేశ పెట్టి పాలకవర్గ సభ్యుల సమక్షంలో ఆమోదం తెలిపామన్నారు. ప్రవేశ పెట్టిన బడ్జెట్ నగర ప్రజల ఆకాంక్షకు, అభివృద్ధి లక్ష్యాలకు ప్రతి రూపమన్నారు. కరీంనగర్ ను స్మార్ట్ క్లీన్ ఆండ్ గ్రీన్ సిటీగా మార్చే మహా యజ్ఞం లో పాలకవర్గ సభ్యుల కృషి ఎంతో అవసరమని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులను తెచ్చేందుకు కృషి చేస్తామని, పార్టీలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. పాలకవర్గం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి బడ్జెట్, సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా జరిగిందని, నగర అభివృద్ధి కొసం పార్టీలకు అతీతంగా పాలకవర్గ సభ్యుల ప్రవేశ పెట్టెన బడ్జెట్, ఎజెండా అంశాలకు ఆమోదం తెలిపారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నగర అభివృద్ధి కోసం డివిజన్ కు 10 లక్షలు కేటాయించి 66 డివిజన్ల కు 6.60 కోట్ల అభివృద్ధి పనులకు కేటాయించి ఆమోదం తెలిపామన్నారు. వేసవి సమ్మర్ ఆక్షన్ ప్రణాళిక ద్వారా నగర ప్రజలకు త్రాగు నీటి ఇబ్బందులు రాకుండా ప్రతిపాదనలు ఆమోదం తెలిపామన్నారు. 900 లైట్లకు టెండర్లు పిలిచామని 200 లైట్లు రావడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న లైట్లను డివిజన్ల వారిగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా 70 వాడ్స్ లైట్లకు కూడ టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నగరంలో వీధి కుక్కల బెడద నేపథ్యంలో వాటి బర్థ్ కంట్రోల్ ఆపరేషన్ కు చర్యలు చేపట్టామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఆదాయ మార్గాలను అన్వేషిస్తామని అన్నారు. నగరంలో రోడ్డు ఎంక్రోజ్ మెంట్ సమస్యలతో, అక్రమ కట్టడాల పై తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.





## రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతర కృషి

- రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తాం..
- సమావేశంలో సింగిల్ విండో పర్సన్ ఇంచార్జి దుమాల వనజ..
- యూరియా బస్తాలు యాప్ లో కాదు షాపుల్లో ఇవ్వాలని రైతుల విజ్ఞప్తి..

**చిగురుమామిడి మార్చి31 (జనంసాక్షి):**
రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరం కృషి చేస్తుందని,సహకార సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని సహకార సంఘం పర్సన్ ఇన్చార్జి దుమాల వనజ తెలిపారు.మంగళవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ సర్వసభ్య సమావేశం సీఈఓ కాటం నరసయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో మాజీసింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని,రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న యూరియా యాప్ లలో కాకుండా షాపులలో విక్రయించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.యాప్ లో యూరియా బుకింగ్ తో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.రైతులు తీసుకున్న క్రాప్ లోన్ కు అసలుతోపాటు వడ్డీ పూర్తిగా కట్టాలంటూ బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,అలా కాకుండా కేవలం వడ్డీ కట్టించుకుని లోన్ రెన్యువల్ చేసేలా జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని చిట్టుమల్ల శ్రీనివాస్ కోరారు.ఇందుర్తి గ్రామానికి చెందిన యువరైతు చెప్యాల సంతోష్ గౌడ్ మాట్లాడుతూ సహకార సంఘంలో కేవలం ఎరువులు,విత్తనాలు మాత్రమే విక్రయిస్తున్నారని, పురుగుల మందులను సైతం విక్రయిస్తే సహకార సంఘం అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా ఎదుగుతారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం తరఫున సహకార సంఘాల ఆధ్వర్యంలో పురుగుల మందులను సైతం విక్రయిస్తే రైతులకు నాణ్యమైన మందులు లభించే అవకాశం ఉంటుందని,రైతులు ప్రైవేటు ఫర్టిలైజర్ షాపుల్లో కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తు చేశారు.జీలుగు విత్తనాలు రాక గతంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని వీలైనంత త్వరగా జీలుగు విత్తనాలు తీసుకువచ్చేలా అధికారులు చొరవ చూపాలని కోరారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ తరఫున రైస్ మిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు వివరించారు. స్వల్పకాలిక, దీర్ఘకాలిక,తదితర వివరాలను సీఈఓ నరసయ్య సభలో చదివి వినిపించారు.ఈ సమావేశంలో సహకార సంఘం ఉద్యోగులు చేపూరి కుమారస్వామి, పోతరవేణి శ్రీనివాస్, పోతరవేణి లింగయ్య,గందె పవన్,రైతులు పాల్గొన్నారు.

## చామనపల్లి హత్య కేసులో 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష

### జిల్లా ప్రధాన న్యాయస్థానం సంచలన తీర్పు



కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (జనంసాక్షి) గత కొన్నేళ్ల క్రితం కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చామనపల్లి గ్రామంలో జరిగిన బోజ్జ తిరుపతి హత్య కేసులో నిందితులకు జిల్లా ప్రధాన, సెషన్స్ కోర్టు కఠిన శిక్షను ఖరారు చేసింది. నిందితులుగా ఉన్న 15 మందికి యావజ్జీవ కారాగార శిక్ష, తలో 1,500 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి మంగళవారం తీర్పు వెల్లడించారు. 2019, ఏప్రిల్ 19వ తేదీన చామనపల్లి గ్రామ పొలిమేరలో ఈ దారుణం జరిగింది. గ్రామ మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడిగా ఉన్న బోజ్జ తిరుపతి (48), చేపల వేటకు సంబంధించి నిందితులను సభ్యత్వం నుండి తొలగించారనే కక్షతో ఈ హత్య జరిగింది. నిందితులైన మయాకల ధర్మరాజం (ఎ1) ఇతర 14 మంది సభ్యులు పథకం ప్రకారం తిరుపతిపై రాళ్లతో దాడి చేసి, తువాలుతో గొంతు నులిమి అత్యంత దారుణంగా హత్య చేశారు. మృతుడి భార్య బోజ్జ సమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఈ కేసులో మయాకల ధర్మరాజం, మయాకల రాములు, మయాకల పోచయ్య, మయాకల కొమురయ్య, మయాకల అంజయ్య, మయాకల వెంకటేశం, మయాకల నవీన్, మయాకల ప్రవీణ్, మయాకల శ్రీనివాస్, మయాకల శ్రీనివాస్, మయాకల సంపత్, మయాకల లచ్చయ్య, మయాకల సత్తయ్య, మయాకల శ్రీనివాస్, మయాకల వెంకట్రాజం లకు శిక్ష పడింది.

కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన నాటి కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ కె. శశిధర్, ప్రస్తుత ఎస్హెచ్ఓ ఏ. నిరంజన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. ప్రతాప్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఎన్. రాజేందర్, సి.ఎం.ఎస్ ఏఎస్ఐ ఎం. సత్తయ్య లను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా చేయడంలో వీరు కీలక పాత్ర పోషించరన్నారు. నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూడటంలో పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తుందని సీపీ పేర్కొన్నారు.

## మహిళలకు మరింత శక్తినిచ్చిన పథకం మహాలక్ష్మి

**మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోంది...ఉచిత ఆర్టీసీ ప్రయాణం ఒక వరం.**

**మహిళలు అన్ని రంగాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించాలి.**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా.**

**ఆర్టీసీలో మహాలక్ష్మి ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణం ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా పై కరీంనగర్ బస్టాండ్ లో అభినందన కార్యక్రమం..**




**కరీంనగర్ బ్యూరో, మార్చి 31 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. మహిళలకు మరింత శక్తిని అందించిన ఈ పథకం, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందన్నారు. ఆర్టీసీలో మహాలక్ష్మి కింద 290 కోట్ల ఉచిత ప్రయాణం ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీల ఆదా అవడంతో కరీంనగర్ బస్టాండ్ లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ... ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల మహిళలు ఆర్థికంగా ప్రయోజనం పొందడమే కాకుండా, ఉపాధి, విద్య, వైద్యం వంటి రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలు, విద్యార్థులు, కార్యాలయాలకు, పాఠశాలలకు, వివిధ పనుల కోసం వెళ్లేందుకు మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. గ్రామ, గ్రామానా ఈ పథకం పై మరింత విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం సక్సెస్‌ఫుల్‌గా అమలవుతూ మహిళల సాధికారతకు బలమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థిక అభివృద్ధిలో వినూతనమైన మార్పు తీసుకొచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ స్వరూపా రాణి, ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి. రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు పి. మల్లేశం, ఎస్. భూపతి రెడ్డి, వన్ డిపో మేనేజర్ విజయ మాధురి, పర్సనల్ ఆఫీసర్ సంపత్, అకౌంట్స్ ఆఫీసర్ రవికుమార్, పలువురు ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.